కర్నూలు । నంద్యాల
వార్త
4 ఆగస్టు , 2023 శుక్రవారం


# ఘనంగా అధిక శ్రావణమాస ఉత్సవాలు

- ఉత్సవాల ఆహ్వాన పత్రికను విడుదల చేసిన పీఠాధిపతి
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**మంత్రాలయం, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో అధిక శ్రావణ మాస ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఈఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా పీఠాధిపతి శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. వేకువజామునుండే సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయ పాదపూజ, అష్టోదకం, కనాకాభిషేకం, పంచామృతాభిషేకం, మంగళ హారతి తదితర పూజలు చేశారు. అనంతరం శ్రీమఠంలో వందలాది భక్తులమధ్య అష్టోత్తర పారాయణం చేశారు. శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి మహా అభిషేకం చేశారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం పీఠాధిపతి ఈ నెల 29వ తారీఖు నుండి ప్రారంభం కానున్న శ్రీ రాఘవేంద్రస్వామి 352వ ఆరాధనోత్సవాల ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. అనంతరం భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌బండి.. ఇంటికి రాదేంటి..!?

- వైకాపా నాయకుల అనుచరులు కాబట్టి అధికారులు పట్టించుకోవడం లేదా..!



**పెద్దకడుబూరు రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త**

రేషన్‌బండ్లు (ఎండియు వాహనాలు) ఇంటింటికి తిరుగుతున్నాయని జిపిఆర్‌ఎస్ పెట్టాం, పర్యవేక్షణ చేస్తున్నామని పౌరసరఫరాల అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఈ పరిస్థితి కానరావడం లేదు. పలువురు ఎండియు ఆపరేటర్లు వీధుల్లో రేషన్‌బండి ఎక్కడ బడితే అక్కడ ఆపేస్తున్నారని కార్డుదారులు ఆరోపిస్తున్నారు. దీంతో బండిఆగిన చోటుకే వెళ్లి కార్డుదారులు సరుకులు తీసుకుంటున్నారు. ఆపరేటర్లు చాలామంది వైకాపా నాయకుల అనుచరులు కావడంతో అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. ఇంటింటికి రేషన్ బండి తిరుగుతోంది అంటూ ప్రభుత్వం ప్రతి నెల రూ. 21వేలు చెల్లిస్తుంది. అయితే ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం రెండున్నరేళ్ల కిందట చౌక దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండ మీ ఇంటి దగ్గరికే రేషన్‌బండి వస్తుందని చెప్పింది. ఎప్పుడు ఏ రోజు బండి మీ వీధికి వస్తుందో ముందుగానే సంక్షిప్త సమాచారం అందిస్తామని వాలంటరీ ద్వారా తెలియజేస్తామని ముఖ్యమంత్రి అప్పట్లో పదేపదే చెప్పారు. 1వ తేదీన రావాల్సిన రేషన్ బండి 5,6 లేదా 7,8వ తేదీల్లో వీధుల్లోకి వస్తుందని వాహనం వస్తుందన్న సమాచారం కూడా ఎవరూ తెలపడం లేదని గతంలో చౌకదుకాణాల వద్ద కార్డుదారులు నిరీక్షించి సరుకులు తీసుకునేవారు ప్రస్తుతం వీధుల్లో ఒక మూలన ఎండియు వాహనం వద్ద ప్రధాన రహదారులు నిలబెట్టి కార్డుదారులకు సరుకులు పంపిణీ చేస్తున్నారు. అయితే పెద్దకడుబూరు మండలంలో మొత్తం 39రేషన్ షాపులు ఉన్నాయి అందులో కార్డుదారులు 18253మంది రేషన్ తీసుకుంటున్నారు. అయితే మండలంలో హనుమాపురం, చిన్నతుంబళం, మురువని, కమ్మలదిన్నె, బాపురంవంటి చాలా గ్రామాల్లో జూలై నెలలో ప్రజలకు రేషన్ అందలేదని అలాగే మండలంలో రేషన్ సరుకు వచ్చికూడా వేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే రేషన్ వేసే డీలర్లు వైకాపా అనుచరులు కాబట్టి ప్రజలు ఎవ్వరు కూడా గట్టిగా మాట్లాడలేని పరిస్థితి వచ్చిందని అలాగే రేషన్ డీలర్లు ముందుగా వాలంటరీలకు తెలపాల్సిన భాద్యత రేషన్ డీలర్లకు ఉందని కానీ వాలంటరీలు మాకే సరిగ్గా వేయడం లేదని ఇక ప్రజలకు ఏం వేస్తారని వాలంటరీలు కూడా వాపోతున్నారు. అయితే ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి రేషన్ బియ్యం కూడా ప్రజలను మోసం చేస్తున్నారని అయితే ప్రజలు చేసేదేమీ లేక గతంలో మాదిరిగానే చౌక దుకాణంలో ఉపయోగించిన ఎలక్ట్రానిక్ కాటాలతో రేషన్ తీసుకుంటున్నారు. కొన్ని చోట్ల ప్లాస్టిక్ సంచులు మరికొన్ని చోట్ల డబ్బాలు పెట్టి తూకం వేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఏదేమైనప్పటికీ ఉన్నతాధికారులు కార్డుదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రతి రేషన్‌బండి తనిఖీ చేయాలని ప్రజలకు తగు సమయంలో సరుకులు అందించాలని ఉన్నతాధికారులకు మొరపెట్టుకుంటున్నారు.

**మండలంలోని హనుమాపురం, చిన్నతుంబళం, బాపురం, మురవనితో పాటు ఆయా గ్రామాల్లో రేషన్‌బండి ఇక ఇంటికి రాకుండ రేషన్ డీలర్లు వారికి ఎక్కడ సౌకర్యం ఉంటుందో అక్కడ వేసుకోవాలని రేషన్ దుకాణ డీలర్లు చెబుతున్నారని ప్రజలు వాపోతున్నారు.**

# టమోట @ డబుల్..సెంచరీ..!

- వంటింటికి దూరమవుతున్న పేదవాడి ఆపిల్..
- దిగుమతులు తగ్గిపోవడమే కారణం..
- చేతులెత్తేసిన మార్కెటింగ్ శాఖ..
- మరోపక్క నిత్యావసరాల బాదుడు..
- మార్కెట్లపై కొరవడిన నియంత్రణ..
- లబో దిబో మంటున్న మధ్యతరగతి ప్రజలు..



**కోసిగి, ప్రభాతవార్త :**

పది రోజుల క్రితం వరకు కర్నూలు, ఆదోని మార్కెట్‌లలో టమోటాలు కొనుగోలు చేసి రైతు బజార్లకు తీసుకొచ్చి ఒక్కో వినియోగదారుడికి కేజీ రూ.50లు చొప్పున పంపిణీ చేసి కాస్తంత ఆర్థికంగా ఉపశమనం కలిగించిన మార్కెటింగ్ శాఖ ఇప్పుడు చేతులెత్తేసింది.. అంత ధర పెట్టి తెచ్చి సబ్సీడీపై ఇవ్వడం సాధ్యం కాదని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి.. దీంతో గత నాలుగు రోజుల నుంచే రైతు బజారులలో కాస్తా టమోటాల విక్రయాలు నిలిచినట్లు తెలుస్తోంది.. గతనెల రోజుల్లో అన్ని రకాల కూరగాయలు కిలోకి రూ.20 నుంచి రూ.40 వరకు పెరిగాయి.. అమోట అందని ద్రాక్షగా మారింది..దీంతో కిలో టమోట రైతు బజారులలోనే కిలో రూ.130 పెరిగి ప్రస్తుతం బయట మార్కెట్‌లో రెండు వందలకు చేరింది.. ఇక దొండకాయలు తప్ప మిగిలిన అన్ని రకాల కూరగాయలు మార్కెట్‌లో కిలో రూ.50లకు పైగానే ఉంటున్నాయి.. దొండకాయలు కిలో 30లు పలుకుతున్నాయి.. రైతు బజార్లలో ఉన్న ధరలకు మార్కెట్‌లో ఉన్న ధరలకు సుమారు 30 నుంచి 40 రూపాయల తేడా ఉంటోంది.. దీంతో ఎక్కువ మంది రైతు బజార్లను ఆశ్రయిస్తున్నారు.. అయితే ఇక్కడికి నాణ్యమైన సరుకు రావడం లేదని వినియోగదారులు తెలుపుతున్నారు.. కొన్ని రకాల కూరగాయలు రైతు బజారులలో కనిపించడం లేదు.. ఇంటిలోని ప్రతి కూరకు టమోట అవసరం.. అందుకే అవసరాన్ని బట్టి టమోట ధరలు ద్విశాతంకు చేరుకున్నాయి.

**మార్కెట్‌లపై కొరవడిన నియంత్రణ:** నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న ప్రస్తుత తరుణంలో మార్కెట్లపై అధికార యంత్రాంగానికి పూర్తిగా నియంత్రణ కొరవడిందని చెప్పవచ్చు.. గతంలో పౌరసరఫరాల శాఖ అధికారులు రైస్‌మిల్లుల, బియ్యం దుకాణాలపై దాడులు నిర్వహించేవారు.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ఏ కోశానా కనిపించడం లేదు.. ఇటీవల జిల్లా స్థాయి అధికారులు వ్యాపారస్థులతో సమావేశం ఏర్పాటు చేసి బియ్యం ధరలు తగ్గించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి రైతు బజారులలో, బయట మార్కెట్లలో మాత్రం అది కనిపించడం లేదు..దీంతో ప్రజలు బియ్యంను బయట దుకాణాల ద్వారా కొనుగోలు చేయక తప్పడం లేదు..

**టమోటా ద్విశతకం బాదింది.. ఎప్పుడు లేని విధంగా రిటైల్ మార్కెట్‌లో కేజీ రూ.200లకు చేరింది.. ఇతర ప్రాంతాల నుండి వచ్చే టమోటాల దిగుమతి తగ్గిపోవడం, అక్కడి మార్కెట్‌లోనే ధరలు ఆకాశాన్నంటుతుండటంతో పలుచోట్ల కొరత ఏర్పడింది.. నాణ్యత తక్కువగా ఉన్న టమోటాలు కేజీ రూ.160లకి విక్రయిస్తుండగా, నల్ల మచ్చలు ఉన్న వాటిని కేజీ రూ.140కి చెబుతున్నారు.. దీంతో చాలా ఇళ్లల్లో టమోటా వంటింటికి దూరమైంది..**

# బిడ్డలకు.. అమృతం అందించండి..!

- తల్లిపాలు వలన బిడ్డకు కలిగే ప్రయోజనాలు..
- ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు..

**కోసిగి, ఆగస్టు 3, ప్రభాతవార్త**



"తల్లిపాలు శిశువులకు అమృతంతో సమానం.. ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం.. నవజాత శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం, రోగ నిరోధక శక్తిని ప్రసాదించే దివౌషధం..ఎంతో విశిష్టత కలిగిన తల్లిపాలను ఎంత వయసు వచ్చే దాకా బిడ్డకు ఇవ్వాలి..రోజుకు ఎన్ని సార్లు ఇవ్వాలి..తల్లిపాలు పుష్కలంగా ఉండాలంటే ఏం తినాలి.. ముర్రుపాలు ఎప్పుడు పట్టాలి..తదితర అంశాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన అవసరం..దీని కోసం ఆగస్టు 2 నుంచి 7వ తేది వరకు అధికార యంత్రాంగం తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నది..ఈ సందర్భంగా తల్లిపాల ఆవశ్యకతపై తల్లులకు ఐసిడియస్, వైద్య,ఆరోగ్యశాఖలు సంయుక్తంగా అవగాహన కల్పిస్తున్నాయి..

**తల్లిపాల విశిష్టత:** బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపు ముర్రుపాలు పట్టాలి. బిడ్డను వ్యాధుల నుంచి రక్షించే ఖనిజాలు, మాంసకృత్తులు, విటమిన్-ఎ, ఆ పాలల్లో సమృద్ధిగా ఉంటాయి.. ముర్రుపాలు బిడ్డకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తాయి.. తల్లిపాల వల్ల బిడ్డకు మల విసర్జన సులభంగా అవుతుంది.. తల్లిపాలు తాగించడం వల్ల బిడ్డకు - తల్లికి చక్కటి అనుబంధం ఏర్పడుతుంది..వ్యాధుల బారి నుంచి శిశువులను తల్లిపాలు రక్షిస్తాయి.. తల్లిపాల వల్ల పోషకాహార లోపాలు తగ్గి 13 శాతం శిశు మరణాలు తగ్గించవచ్చని, వారిలో మేథాశక్తి పెరుగుతుందని పరిశోధనల్లో తేలినట్లు పరిశీలకులు తెలుపుతున్నారు.. బిడ్డ కోరుకున్న ప్రతిసారీ ఎంతసేపు తాగితే అంతసేపు తల్లిపాలు తాగించాలి..

**తల్లికి కలిగే ప్రయోజనాలు:** బిడ్డకు తల్లి పాలివ్వడం వల్ల ఆరు నెలల్లోపు గర్భం దాల్చే అవకాశం ఉండదు. ఇది సహజ కుటుంబ నియంత్రణ పద్దతిగా ఉపయోగపడుతుంది.. బిడ్డకు స్థన్యమివ్వడం వల్ల తల్లికి రొమ్ము, గర్భ సంచి, అండాశయం క్యాన్సర్‌లు వచ్చే అవకాశం తక్కువని కొన్ని సైన్స్ అధ్యాయనాలు చెపుతున్నాయి.. ప్రసవ సమయంలో స్థిరత్వం కోల్పోయిన గర్భసంచి పూర్వస్థితికి వచ్చి రక్తస్రావం తగ్గుతుంది.. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి..పాలు, చేపలు, గుడ్లు, తాజా కూరగాయలు, పండ్లు తగిన మోతాదులో తీసుకోవాలి..

**తల్లిపాల వారోత్సవాలు ఎందుకంటే:** తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్న ఉద్దేశ్యంతో.. వరల్డ్ అలయెన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ యాక్షన్(వాబా) అనే సంస్థ పర్యవేక్షణలో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో), యునిసెఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు అనుబంధంగా..ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను ఏటేట ఆగస్టు 1వ తేది నుండి 7వ తేది వరకు నిర్వహిస్తున్నారు. తల్లిపాలను ముఖ్యంగా బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలను ఎందుకు పట్టించాలనే అంశంపై ఏటా అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

**ప్రతి 100 మిల్లీ లీటర్ల తల్లిపాలలో:** కొవ్వు: 4.2 మిల్లీలీటర్లు, పాలీఅన్‌శాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్:14 శాతం, ప్రొటీన్లు: 1.1మి,లీ, కార్బోహైడ్రేట్లు: 7మి.లీ, కాల్సియం: 0.03 శాతం, ఫాస్ఫరస్: 0.014 శాతం, సోడియం: 0.015 శాతం, పొటాషియం: 0.055 శాతం, క్లోరిన్: 0.043,దీన్ని ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కల్పించాల్సిన అవసరము ఎంతైన ఉంది..

# రాయలసీమను సస్యశ్యామలం చేసిన వ్యక్తి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

**ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలంటే..వైఎస్ కుటుంబంతోనే సాధ్యం..: మంత్రి**



**ఆలూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** హంద్రీనీవా ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేసిన వ్యక్తి దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి జయరాం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం విజయవంతమైందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో సిఎం జగన్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ప్రజలు ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండ నేరుగా వారి ఇంటికి వాలంటీర్లు వెళ్లి ఒక్కరోజులోనే అందించేది మన ప్రభుత్వం అన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ఏ సంక్షేమ పథకాలు అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 1వ తేదీ నుండి 31వరకు 30రోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15,004 సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారన్నారు. కర్నూలు జిల్లావ్యాప్తంగా 4,48,702 అప్లికేషన్లు వస్తే 4,31,352 అప్లికేషన్లను జగనన్న సురక్ష కార్యక్రమంలో పరిష్కరించారన్నారు. ఆలూరు నియోజకవర్గ పరిధిలోని 39,314అప్లికేషన్లు వస్తే 38,324 అప్లికేషన్లను జగనన్న సురక్ష కార్యక్రమంలో పరిష్కరించారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 1.46కోట్ల కుటుంబాలను వాలంటరీలు సర్వే చేసి ప్రజలకు ఏ సేవలు కావాలో అడిగి మరీ నమోదు చేసుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాల్లో మొత్తం 39.5లక్షలకు పైగా అభ్యంతరాలను అధికారులు అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. జూలై 18న రికార్డుస్థాయిలో 7.54లక్షల సర్టిఫికేట్లను జారీ చేసి వైసిపి ప్రభుత్వం సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందన్నారు. తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పరిశీలించలేదన్నారు. వాటి గురించి ఊసే ఎత్తలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేసినందుకు శక్తివంచన లేకుండ కృషి చేసిన 1.69లక్షల మంది వాలంటరీలు, 1200మంది మండల అధికారులు, జిల్లా కలెక్టర్లు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన వైకాపా కార్యకర్తలు, గృహసారథులు, మండల ఇంచార్జ్‌లకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, మాజీ జడ్పిటిసి రామ్‌భీమ్ నాయుడు, ఎంపిటిసి మల్లికార్జున, సచివాలయ కన్వినర్ ఈరన్న, గోవిందు తదితరులున్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**కర్నూలు న్యూసిటి, ఆగస్టు 3, ప్రభాతవార్తః** ఏపీలో విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టిజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని విద్యుత్ కార్యాలయం వద్ద జేఏసి అధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహారదీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిస్తుందని అశిస్తున్నట్లు చెప్పారు. సమస్యలు పరిష్కారం అవ్వకపోతే నిరవధిక సమస్యకు వెళ్తామని ఉద్యోగులు చెబుతున్న నేపధ్యంలో సమస్య తీవ్రం కాకుండా ప్రభుత్వం స్పందించాలన్నారు. వీరి సమస్యలను తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు దృష్టికి తీసుకెళ్తానన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని భరత అన్నారు. సరైన నాయకుడు అధికారంలోకి ఉంటే ప్రజలు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.





# సీసీరోడ్లు కల్వర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె, ఆగస్టు3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల జిల్లెల్ల గ్రామంలో రూ.1.6కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, రూ.18లక్షలతో భూపానపాడు వంక మీద కల్వర్టును బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని జిల్లెల్ల గ్రామ వైసీపీ నాయకులు పెద్దఎత్తున గజమాలలతో సత్కరించి హారతులు పట్టారు. అనంతరం గ్రామంలోని సీసీ రోడ్లు ప్రారంభించి రోడ్డును పరిశీలించారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గ్రామంలోని గర్భిణీలు, బాలింతలకు పోషకాహారాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీకి కోట్లాది రూపాయలతో గ్రామ సచివాలయ భవనం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రైతుభరోసా కేంద్రం, తిమ్మాపురం, జిల్లెల్ల గ్రామాల్లో సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. తనను నమ్మిన ఓట్లువేసిన ప్రజలకు కేవలం సంక్షేమ పథకాలతోనే కాకుండా అభివృద్ధిని కూడా చూపించాల్సిన బాధ్యత తన మీద ఉందని ఆయన చెప్పారు. మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీని రోల్‌మోడల్‌గా తీసుకోవచ్చని ఆయన చెప్పారు. కేవలం తిమ్మాపురం గ్రామ సచివాలయ పరిధిలోనే రూ. 7కోట్లతో సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇన్ని సంక్షేమ కార్యక్రమాలతోపాటు అభివృద్ధి చేస్తున్నప్పటికి టీడీపీ పార్టీ నాయకులు కేవలం ఎన్నికల దగ్గర పడుతుండడంతో కల్లబొల్లి, మోసపూరిత మాటలతో ప్రజల వద్దకు రావడం జరుగుతుందని అలాంటి వారి మాటలను నమ్మకుండా పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్న నాయకుడినే మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అప్పుడు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తమ ఇంటి వద్దకే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటీర్లు అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవరి ప్రమేయం లేకుండా తమ ఇంటికి రావడం ఇష్టమా లేక ఏ చిన్న అవసరం వచ్చినా టీడీపీ పార్టీ నాయకుల మీద ఆధారపడి వారి దయదాక్షిణ్యాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకోవడం ఇష్టమా అని ప్రజలే ఆలోచించుకోవాలని ఆయన సూచించారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా కూడా వైసీపీ విజయం సాధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఏ. శివరామయ్య, వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, ఎంపిపి మానస వీణ, వైస్ ఎంపిపి మంగవరపు లక్ష్మిదేవి, తిమ్మాపురం సర్పంచ్ అల్లె సుప్రజ, అల్లె సురేష్‌రెడ్డి, జిల్లెల్ల వైసీపీ నాయకులు మంగవరపు శంకర్‌రెడ్డి, శివరామిరెడ్డి, రామసుబ్బారెడ్డి , రామకృష్ణారెడ్డి, అవ్వ పుల్లారెడ్డి, కరకాల భాస్కర్‌రెడ్డి, అవ్వ పాపిరెడ్డి, కరకాల సుబ్బారెడ్డి, గొల్ల బాలతిమ్మయ్య, వెలుగు వెంకటసుబ్బయ్య, కరకాల నాగేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ నాగమ్మ, ఖలీల్ బాషా, పీరా ఉసేన్, ముల్లా మాబాషా, మహమ్మద్ రఫి, వైసీపీ నాయకులు , కార్యకర్తలు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





# జగనన్న చెప్పాడంటే.. చేస్తాడంతే..!

**: పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి**

**తుగ్గలి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజలకు మాట చెప్పాడంటే..అది చేసి చూపిస్తాడని.. పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. గురువారం తుగ్గలిలో వైసిపి సీనియర్ నాయకుడు శ్రీనివాసులురెడ్డి, ఉప్పర్లపల్లి సింగిల్‌విండో అధ్యక్షులు విజయమ్మ, వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిల స్వగృహం నందు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం చరిత్ర సృష్టించి దిగ్విజయంగా పూర్తి చేసుకుందన్నారు. సుమారు నెలరోజుల పాటు కొనసాగిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు దూరం కాకూడదన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పత్తికొండ నియోజకవర్గంలో హౌస్‌ఓల్డ్ సర్వే 60,478 చేయడం జరిగిందని, అలాగే నియోజకవర్గంలో 79క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ క్యాంపులలో 37,201దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఇందులో 36,032 దరఖాస్తులకు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా వివిధ రకాల ధృవపత్రాలను అర్హులైన వారికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేసిన అధికారులు, కన్వినర్లు, గృహసారథులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాజు, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, కమల్‌భాష, వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, మండల కన్వీనర్ జిట్టా నాగేష్, జగన్నాథ్‌రెడ్డి, ఎర్రగుడి రామచంద్రరెడ్డి, మారెళ్ల సొసైటీ అధ్యక్షుడు అట్లా గోపాల్‌రెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ హుస్సేన్, గోపాల్‌రెడ్డి, కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి, మారెళ్ల సుధాకర్ రెడ్డి, లింగన్న, రాంపురం గోవిందుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డాబాలో ఒరిజనల్ బ్రాండ్లు..



**– వైన్‌షాప్‌లో జగనన్న బ్రాండ్లు**

**పత్తికొండ, ఆగస్టు3, ప్రభాతవార్త:** పత్తికొండలోని ప్రతి డాబాలో మద్యం ఒరిజినల్ బ్రాండ్లు విక్రయిస్తుంటే వైన్‌షాపుల్లో జగనన్న బ్రాండ్లు తప్ప ఇతర బ్రాండ్లు దొరకడంలేదని మద్యంప్రియులు వాపోతున్నారు. వైన్‌షాపులో ఒరిజనల్ బ్రాండ్లు మ్యాక్‌డోల్ విస్కీ, మ్యాన్ చాన్‌హౌస్, మెయిన్‌చాయిస్, ఆఫీసర్ చాయిస్, ఓటీ, మ్యాజిక్ మూమెంట్, 8పీఎం ఇలాంటి బ్రాండ్లు దొరకడంలేదన్నారు. ఈ బ్రాండ్ల మద్యం లోడ్ డెలివరీ అయినవెంటనే డాబాలకు సప్లయ్ అవుతున్నాయి. అయితే మద్యం లోడ్ వచ్చిన వెంటనే వైన్‌షాపుల్లో మద్యం బాటిళ్లను స్కాన్‌చేసి డాబాలకు విక్రయిస్తున్నారని మద్యంప్రియులు ఆరోపిస్తున్నారు. మద్యంప్రియులు వైన్‌షాపుప్‌లకు వెళ్లి ఈ బ్రాండ్ల మద్యం కావాలని అడిగితే లేవని జగనన్న బ్రాండ్లు బూమ్, హైదరాబాదీ విస్కీ, రాయలసీమ విస్కీ తదితర బ్రాండ్ల మద్యం ఉందని తెలుపుతున్నారు. మద్యంప్రియులు ఇలాంటి బ్రాండ్ల మద్యం తాగి ఆరోగ్యం దెబ్బతింటున్నా గత్యంతరంలేక ఈ బ్రాండ్ల మద్యం సేవిస్తు ఆరోగ్యాలు చెడ్డగొడ్డుకుంటున్నామని మద్యంప్రియులు వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు డాబాల పై దాడులు నిర్వహించి మద్యం విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఒరిజినల్ మద్యం బ్రాండ్లు వైన్‌షాపుల్లో విక్రయించాలని మద్యంప్రియులు కోరుతున్నారు.

## అనుమానిత ఇళ్లల్లో పోలీసుల సోదాలు..

**- రికార్డులు సరిగాలేని పలు వాహనాలు స్వాధీనం..**
**- డిఎస్పీ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్..**
**- 4గురు సిఐలు, 6 మంది ఎస్‌ఐలతో తనిఖీలు..**



**కోసిగి, ఆగస్టు 3, ప్రభాతవార్త :**
జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య నేతృత్వంలో డివిజన్ పరిధి లోని 4గురు సిఐలు, 6 ఎస్‌ఐలతో కోసిగిలో కార్డెన్ సెర్చ్‌ను చేపట్టడం జరిగింది.. గురువారం ఉదయం 5 గంటల నుండి గ్రామంలోని అనుమానిత వ్యక్తుల ఇళ్లల్లో అకస్మికంగా పోలీసులు సోదాలు నిర్వహించారు.. గతంలో నేరస్తులుగా ఉంటున్న వారి ఇళ్లలతో పాటు ఇంకా రాజకీయ నాయకులు, అసాంఘీక కలాపాలకు పాల్పుడుతున్నట్లు తెలిసిన వారి ఇళ్లలో పోలీసులు తనిఖీలను చేయడం జరిగింది.. ఎమ్మిగనూరు పోలీసు సబ్‌డివిజన్‌లోని అన్ని సర్కిల్‌లతో పాటు అన్ని స్టేష న్‌ల ఎస్‌ఐలు ఆరు బృందాలుగా ఏర్పడి గ్రామం నలుమూలల నుండి ఈ సోదాలను నిర్వహించడం జరిగిం దని కోసిగి సిఐ ఎరిసావలి తెలిపారు.. ముఖ్యంగా తమ శాఖకు ఎవరిపైనైతే అనుమానం వచ్చిందో వారి ఇళ్లను సోదా చేసినప్పుడు రికార్డులు లేని పలు వాహనాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోసిగి గ్రామంలో ఈ కార్డెన్ సెర్చ్‌ను చేపట్టినట్లు తెలిపారు.. ప్రతి నెలలో ఏదో ఒక పోలీసుస్టే షన్‌ను ఎంచుకుని ఆ ప్రాంతంలో ఈ కార్డెన్ సెర్చ్‌లను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.. కాగా ఉదయం నుండే పోలీసుల వాహనాలు గ్రామంలో హల్‌చల్ చేస్తుంటే ప్రజలు విస్తుపో యారు.. ఎమైనా జరిగిందా లేకఎవరినైనా పట్టుకోవాలా అని పలుప్రశ్నలతో గ్రామస్తులు చర్చించుకున్నారు..
**కొసమెరుపు:** ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్ సిఐలు, ఎస్‌ఐలతో పాటు పోలీసు సిబ్బంది కోసిగిలో అకస్మికం తనిఖీలు, అనుమానిత వ్యక్తుల ఇళ్లల్లో సోదాలు చేసినా ఎక్కడా కూడా ఎలాంటి అక్రమ మద్యం గానీ, రేషన్‌బియ్యం నిల్వలు గానీ, మట్కా, గుట్కా విక్రేతలను గానీ పోలీసులు గుర్తించక పోవడం కొసమెరుపు.. సూర్యోదయం కంటే ముందు నుండే గ్రామంలో పోలీసుల వాహనాలు హంగామా చేసినా అక్రమార్కులను పట్టుకోకపోవడం ఇంకా విశేషం..

## బలహీన వర్గాలకు న్యాయం చేసిన ఘనత జగనన్నకే దక్కింది : ఎమ్మెల్యే శ్రీదేవి

**పత్తికొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త :**
బలహీన వర్గాలకు న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు బిసిల ద్రోహి జగన్, వాల్మీకులకు అన్యాయం చేశాడని ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. టిడిపి నాయకులకు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే బిసిలు గుర్తుకొస్తారన్నారు. కొన్నిదశాబ్దాలుగా టిడిపి జిల్లా అధ్యక్షులుగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు పనిచేశాడని ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడడంతో బిసి, వాల్మీకి వర్గానికి చెందిన బిటి నాయుడుకు ఇచ్చారన్నారు. రాష్ట్ర మంత్రి వర్గ పదవుల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు 50శాతంపైగా పదవులు ఇచ్చిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. వాల్మీకులకు గతంలో ఎప్పుడు ఇవ్వని పదవులు వైసిపి ప్రభుత్వంలో దక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రక్తహీనత తగ్గించేందుకు పోషకాహార కిట్లు



**మంత్రాలయం, ఆగస్టు 3, ప్రభాతవార్త:** బాలింతలకు, గర్భవతులకు రక్తహీనత తగ్గించేందుకు ప్రభుత్వం వైఎస్‌ఆర్ పోషకాహార కిట్లను పంపిణీ చేస్తుందని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. గురువారం మంత్రాలయంలో ప్రభుత్వం మంజూరు చేసిన కిట్లను బాలింతలకు, గర్భవతుల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు రకాల పోషకాహార కిట్లతో పాటు బియ్యం, కందిపప్పు, కోడిగుడ్లు ఇంటికి వెళ్ళిఇవ్వడం అభినందనీయమన్నారు. కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని బాలింతలు, గర్భవతులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం తల్లిపాల వారోత్ సవాల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి మధు, మల్లికార్జున, వైస్ ఎంపిపి రాఘవేంద్ర, ఉప సర్పంచ్ పరమేష్, సచివాలయ కో–కన్వీనర్ రాఘవేంద్రాచారి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, గోరుకల్లు కృష్ణ, శివకుమార్, సిహెచ్‌ఓలు పీరానాయక్, రేష్మ, జయంతి, మహిళా పోలిస్ చంద్రకళ, అంగన్‌వాడి టీచర్లు స్వప్న, కళ్యాణి, ప్రమీళమ్మ, భీమేశ్వరి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

**పత్తికొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మహానాడు వేదికగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో భాగంగా మిషన్ రాయలసీమ యువతకు ఉద్యోగ అవకాశాలపై యువతలో చైతన్యం తీసుకురావడానికి తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక మార్కెట్‌యార్డు సర్కిల్‌లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. తదనంతరం తెదేపా కార్యాలయం నందు నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంకుమార్, నూతన పత్తికొండ టౌన్ తెలుగు యువత అధ్యక్షుడుతో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ మాధినేని శ్రీకాంత్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రస్తుత రాజకీయాలలో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రకు విశేష స్పందన వస్తుందన్నారు. ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల తెలుగు యువత అధ్యక్షులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైద్యవిద్యతో వ్యాపారమా...

**– ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐఎస్‌ఎఫ్ నాయకుల ధర్నా**

**ఆదోనిలీగల్, ఆగస్టు03, ప్రభాతవార్త ;** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపు విరమించుకోవాలని, ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్లను డబ్బు ఉన్న వారికేనా... సీట్లను వ్యాపారం చేయొద్దని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. షాబీర్‌బాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎమ్మిగనూరు సర్కిల్‌లో వైద్య సీట్లు అమ్మకాలపై వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. షాబీర్‌బాషా, డివిజన్ అధ్యక్షులు దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ సీట్ల భర్తీలో విద్యా వ్యాపారానికి తెరలేపి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీవర్గాల విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేస్తోందని విమర్శించారు. ప్రరభుత్వం ద్వారా వేల కోట్లు ఖర్చు చేసి వైద్య కళాశాలలను ప్రారంభిస్తున్నాని ఆర్భాటంగా ప్రకటించుకుని నేడు వైద్య కళాశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 107, 108 జీవోల ద్వారా ఈ విషయం తేటతెల్లమవుతుందన్నారు. మూడు కేటగిరీలుగా సీట్లను భర్తీ చేసి వాటిలో 50 శాతం సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్‌ఆర్ కేటగిరీలకు కేటాయించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. 25 శాతం మాత్రమే రిజర్వేషన్ సీట్లను కేటాయించడం సరికాదన్నారు. తెలంగాణలో నూతన కళాశాలలు ప్రారంభిస్తున్న నేపథ్యంలో కన్వీనర్ కోటాలోనే సీట్లు భర్తీ చేస్తున్నారని చెప్పరు. ఈ విషయాన్ని సీఎం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి పరిగణలోకి తీసుకోకపోవడం దారుణమన్నారు. వెంటనే ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకుని, పేద విద్యార్థులకు వైద్య విద్య చేరువయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లికార్జున, వీరేష్, లక్ష్మినారాయణ, డివిజన్ ఉపాధ్యక్షులు శివ, ఆకాష్, రవి, నాయకులు కిరణ్, బసవరాజ్, కిషోర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డాక్టర్లు చిన్నారుల సంక్షేమం కోసం కృషి

**: అమ్మపాలు అమృతదారలు – చిన్నారుల భవిష్యత్తు**



**నంద్యాల విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని చిన్నారుల సంక్షేమం కోసం ఐఎంఎ మహిళా డాక్టర్లు తల్లిపాల కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారి భవిష్యత్తులో వెలుగులు నింపాలని అందుకు అమ్మపాలు అమృతదారలు అని మహిళలకు డాక్టర్లు మాధవి, డా. వసుధరాణి, డా. నర్మదా, డా. సౌదర్య, డా. ధనలక్ష్మీలు అవగాహన కల్పించారు. గురువారం నంద్యాల మెడికల్ అసోసియేషన్ మహిళా డాక్టర్లు మిషన్ ఫిట్‌హెల్త్ అధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నందా య్లలోని పలుప్రాంతాల్లో చిన్నారుల పట్ల అమ్మపాలు ముద్దు, డబ్బపాలు వద్దు అంటూ పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు తాగించాలని, కాన్పుకాగానే ముర్రుపాలు బిడ్డకు తప్పక తాగించాలని తల్లికి, బిడ్డకు ఒంట్లో బాగలేని సమయంలో బిడ్డకు పాలివ్వడం మానరాదన్నారు. 6 నెలల నుండి అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత ్సరాల వరుకు తల్లిపాలను కొనసాగించవచ్చు, బిడ్డకు పాలు ఇచ్చే ప్రతిసారి చేతులు, రొమ్ములు శుభ్రపరచుకోవాలి. బిడ్డ పుట్టిన వెంటనే చక్కెర నీళ్లు, తేనే మొదలైనవి పట్టరాదు. బిడ్డ 6 నెలలు పూర్తి అయ్యేవరకు తల్లిపాలు తప్ప ఏవిధమైన ఆహారం ఇవ్వరాదు. బిడ్డకు సీసా పాలు కూడ పట్టరాదు. బిడ్డ సరైన పెరుగుదలకు కావాల్సిన పోషకాలు అందించేందుకు జాగ్రత్తలు పాటించాలి. పాల ప్రాముఖ్యత వల్ల తల్లిబిడ్డల బంధాన్ని పెంచుతుందని అంటువ్యాధులతో పోరాడే రోగ నిరోధకశక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హరిజనపేట అర్బన్ హెల్త్‌సెంటర్ వైద్యులు, సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## భూసేకరణ కోసం రైతులిచ్చిన పొలాలకు పరిహారం చెల్లించాలి

**ఆలూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలని వేదావతి ప్రాజెక్టు గురించి భూసేకరణ కోసం రైతులిచ్చినటువంటి పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి పి రామాంజనేయులు అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని గ్రామ సచివాలయం నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిలతో నిర్మించాలన్నారు. అలాగే ఆస్పరి మండలానికి తాగు, సాగునీరు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. వేదావతి ప్రాజెక్టు కోసం గుప్తదారులు రూ. 1942కోట్లు ఖర్చుచేయగా కేవలం రూ. 16కోట్లు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసిందని దీంతో వేదావతి ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని తక్షణమే నిధులు విడుదల చేసి పెండింగ్‌లో ఉన్న వేదావతి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాలుక కార్యదర్శి బి రంగన్న, ఏఐవైఎఫ్ నాయకులు మునిస్వామి, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు దుర్గానాయక్, రమేష్, హమాలీ యూనియన్ నాయకులు ఎర్రస్వామి, ఒబులేషు, తిక్కయ్య, రాజు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండవ వేలిముద్రను తొలగించండి



**చాగలమర్రి, ఆగస్టు3, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయు ఆపరేటర్లకు రేషన్ పంపిణీ సమయంలో డబుల్ వేలిముద్రల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని ఎండీయు ఆపరేటర్లు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. స్థానిక తహసీల్దార్ కారా ్యలయం ఎదుట రేషన్ పంపిణీ వాహనాలతో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సుభద్రమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా రెండు వేలిముద్రలు పెట్టడం వల్ల ఒక్కొక్క కార్డుదారునికి కనీసం పది నిమిషాల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంపిణీ సమయంలో ప్రజలు తమను దుర్భషలాడుతున్నారని ప్రతి రోజు 200 కార్డులు పంపిణీ చేసేవారు ప్రస్తుతం 60 కార్డులు కూడా పంపిణీ చేయలేకపోతున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి డబుల్ వేలిముద్రలను తొలగించి ఎండీయు ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీయు ఆపరేటర్లు రమేష్, మనోజ్, మహబూబ్ షరీఫ్, గోపాల్, పాములేటి, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంధం ఉరుసు మహోత్సవం



**చాగలమర్రి, ఆగస్టు3, ప్రభాతవార్త:** స్థానిక చిన్నమకానం కాలనీలో వెలసిన ఖాద్రీ గౌస్‌పీరా స్వామి గంధం ఉరుసు మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మంగళవీధికి చెందిన డిస్టిక్ హ్యూమన్‌రైట్స్ డిఫెన్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర, రామకృష్ణ చంద్రశేఖర్ కుటుంబాల ఆధ్వర్యంలో వారి ఇంటి వద్ద నుండి పక్కీర్ల విన్యాసాలతో మేళతాళాలతో గంధం మోసుకుని గ్రామోత్సవం నిర్వహిస్తూ స్వామివారి వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అక్కడ భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, ప్రముఖులు డాక్టర్ దీపక్, డాక్టర్ శివయాదవ్, రమణశాస్త్రి, రంగప్ప, ఈశ్వర్ ప్రసాద్, శివశంకర్, రాష్ట్ర ఎడ్యుకేషన్ బోర్డు మెంబర్ బ్రహ్మనందరెడ్డి, పోలిరెడ్డి ప్రొద్దుటూరు కోర్టు, డి. శ్రీనివాసులు, జయరామ్‌నాయక్, మునిరెడ్డి, శ్రీను, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఈవో కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి - ఏఐఎస్‌ఎఫ్



**బేతంచెర్ల, ఆగస్టు3, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈనెల 5వ తేదిన చేపట్టే డీఈవో కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కోరారు. గురువారం ఏఐఎస్‌ఎఫ్ మండల నాయకులు ప్రదీప్ అధ్యక్షతన ఏఐఎస్‌ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రిచడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. అలాగే కనీస వసతులులేని ఎన్నో ప్రైవేట్ విద్యా సంస్థలు యథేచ్ఛగా నడుస్తున్నా కేవలం యాజమాన్యాలు ఇచ్చే మాముళ్ల మత్తులో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అదే విధంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్ల ల్లో కాస్మోటిక్ చార్జీలను రూ. 300లకు పెంచాలని ఇలాంటి అనేక సమస్యల పరిష్కారానికై డీఈవో కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని 5వ తేదిన చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పాముకాటుకు విద్యార్థి మృతి



**కోవెలకుంట్ల, అగస్టు 3, ప్రభాతవార్త :** పండ్ల కోసం వెల్లి అ పండ్లు తినకుండా ఓ విద్యార్థి అనంత లోకాలు వెల్లిన సంఘటన అకంపల్లె గ్రామంలో చోటు చేసుకుంది. సంజామల యస్ఐ ప్రతాప్‌తెలిపిన వివరాల మేరకు సంజామల మండలంలోని అకంపల్లె గ్రామానికి చెందిన గణేస్ (13) అనే విద్యార్థి నొస్సం జిల్లా పరిషత్ హైస్కూలు నందు 7వ తరగతి చదువుతున్నారు. ఈ విద్యార్థి గురవారము ఉదయం నాయనాలప్ప క్షేత్రమునకు వెళ్ల రస్తాలో సాగు చేసిన డ్రాగెన్ ఫ్రూట్స్ పండ్ల కోసం తోటలోకి వెల్లాడు .అయితే అక్కడ అ విద్యార్థిని పాము కాటు వేయడము రోదిస్తు ఇంటికి చేరుకున్నాడు, అయితే తండ్రి రామలింగన్న విద్యార్థి హుటా హుటిన జమ్మలమడుగు అసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతు మృతి చెందాడని యస్ చెప్పారు.

## వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలి




**ఆస్పరి, ఆగస్టు 3, ప్రభాతవార్త**
వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి నిలిచిపోయిన పనులను ప్రారంభించాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి అన్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయాల నందు ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదావతి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో దశలవారిగా ప్రభుత్వం మీద ఒత్తిడి చేయడానికి వివిధ రూపాలలో ఆందోళనలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా గురువారం ఆస్పరి మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతం ఆలూరు నియోజకవర్గమని తాగునీటికి సైతం తుంగభద్ర దిగువ కాలువ మీద ఆధారపడి ఇక్కడి ప్రజలు జీవనం చేస్తున్నారన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే వేదావతి ప్రాజెక్టు పూర్తి కావాలన్నారు. అలాగే భూములు కోల్పోయిన రైతులకు 2013భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అలాగే ఆస్పరి మండలాన్ని వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి మండల ప్రజలకు తాగు, సాగునీరు వర్తింపచేయాలన్నారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, రంగన్న, వీరేష్, నరసప్ప, హనుమంతు , కృష్ణ, ఆంజనేయ, బ్రహ్మయ్య, లక్ష్మన్న, రమేష్, రంగప్ప, దస్తగిరి, రామాంజిని, చంద్ర, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మూతబడ్డ నేతన్నల మగ్గాలకు అండగా నిలుస్తున్న జగనన్న



**వెలగటూరు(కోవెలకుంట్ల), అగస్టు 3, ప్రభాతవార్త :**
కంప్యుటరు కాలంలో అన్ని యంత్రాలతో తయారు చేస్తున్న తరుణంలో నేతన్నలు దిగులు పడుతున్న తరుణంలో చివరకు వారి మగ్గాలు మూత వేసిన తరుణంలో నేనున్నాంటు అండగా నిలిచి వారి మొగ్గాలు మూత పడిన మగ్గాలను బూజుదులిపించి వారికి అండగా నిలిచి జగనన్న అదుకుంటున్నారని వెలగటూరు సర్పంచు యల్‌విసుదాకరరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల మండలంలోని వెలగటూరు గ్రామంలో 35మంది నేతన్నలకు నేతన్న హస్తం కింద ఒక్కోక్క కుటుంబానికి రూ 24000 బ్యాంకులఖాతలో జమ చేశారు ఈసందర్భముగా వెలగటూరు గ్రామంలో గురువారము సర్పంచు యల్‌వి సుదాకరరెడ్డి అద్వర్యంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకము చేశారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశములో సర్పంచు మాట్లాడుతూ జగనన్న మనకు అండగా ఉండగా మనకు ఎలాంటి దిగాలు చెందాల్సి న అవసరము లేదన్నారు. మన చిన్న గ్రామానికి ఎంఎల్‌ఎ కాటసానిరామిరెడ్డి కోట్లు విడుదల చేసి అన్ని గ్రామాలకంటే మన గ్రామాన్ని అదర్శముగా చేశారని చెప్పారు. మనము బ్రతికంత కాలం కాటసానిరామిరెడ్డికి రుణపడి ఉన్నామని చెప్పారు. కావున రాబోవు ఎన్నికల్లో మనందరము తిరిగి కాటసానిరామిరెడ్డిని గెలిపించుకోవాల్సి న అవసరము ఎంతైన ఉందని చెప్పారు.

## ప్రతిఒక్కరూ పోలీస్ రక్షణ సేవాయాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి



**హాలహర్వి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** గ్రామాల్లో నేరాల నియంత్రణకు ప్రతిఒక్కరూ పోలీస్ రక్షణ సేవాయాప్‌ను సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎస్ఐ నాగేంద్ర అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ యాప్‌పై మహిళా పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి పోలీస్ యాప్ ద్వారా ప్రజలు 84రకాల సేవలు పొందవచ్చన్నారు. ఇందులో ముఖ్యంగా ఫిర్యాదు, ఎఫ్ఐఆర్, స్టేటస్, మహిళా రోణ, రోడ్డు భద్రత, కోవిడ్, కమ్యూ్యనిటీ పోలీసింగ్, పాస్ పోర్ట్ వెరిఫికేషన్, పోలీస్ డైరీ తదితర సేవలు అందుబాటులో ఉంటాయని వివరిం చారు. ప్రజలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లకుండ ఇంటి వద్ద నుంచే ఏపి పోలీస్ సేవా యాప్ ద్వారా ఫిర్యాదు లేదా ఏదైన విషయంపై సమాచారం అందించవచ్చని ఆయన తెలిపారు. సమాచారం సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన తక్షణమే పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారని ఎస్ఐ తెలిపారు. పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి సత్వర న్యాయం అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. స్మార్ట్‌ఫోన్ కలిగివున్న ప్రతిఒక్కరు గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ గురించి ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే వాహనదారులు పెండింగ్‌లో ఉన్న ఈచలానాను చెల్లించాలన్నారు. ఈ చలానా చెల్లించకుంటే వాహనాలు సీజ్‌చేస్తామని తెలిపారు. ఏఎస్ఐ ఇంద్రుడు, పోలీస్ కానిస్టేబుల్ గోవర్ధన్, అయ్యస్వామి, అశోక్, మహేష్ తదితరులున్నారు.

## డి.ఇ.ఓ.కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి




**నందికొట్కూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఈ నెల 5వ తేదీన విద్యారంగ సమస్యలపై నంద్యాలలో డి.ఇ.ఓ.కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మహాధరాణ్న పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని అలాగే పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు ఇవ్వలేదని, కెజిబివి పాఠశాలలో సీట్లు పెంచి మౌళిక సదుపాయాలు కల్పించాలని, గురుకుల పాఠశాలలో సీట్ల అవకతవకలపై విచారణ చేపట్టి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు ఇవ్వాలని అలాగే అన్ని మండలాలకు రెగ్యులర్ ఎం.ఇ.ఓ.లను నియమించాలని తదితర సమస్యలపై చేపట్టే మహాధర్నాను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్, వినోద్, రాజు, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## ఏపి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిరుమలరెడ్డి



**మద్దికెర, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరకు చెందిన తిరుమలరెడ్డిని ఫోరం ఫర్ ఆర్టీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు పత్తిపాటి చంద్రమోహన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై, హ్యూమన్ రైట్స్‌పై లోకాయుక్తపై వినియోగదారుల ఫోరంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ సహకారంతో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రాథమిక హక్కుల కోసం పనిచేయాలని ఆదేశించారు. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలరెడ్డి మాట్లాడుతూ నన్ను ప్రోత్సహించి నాకు ఇంత పెద్ద పదవి ఇచ్చిన జాతీయ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటి నుండి ప్రజాపరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తిరుమలరెడ్డి ఎంపికపై గ్రామంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో మిత్రులు, బంధువులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## జ్వరమని వస్తే రక్తపరీక్షలు చేసి వైద్యం చేయండి -డియంహెచ్ఓ



**నంద్యాల, హస్పటల్,అగస్టు 3,ప్రభాతవార్త :** వర్షాకాలము అయినందు రోగులు జ్వరమని వస్తే రక్త పరీక్షలు చేయించి వైద్యము చేయించాలని జిల్లా వైద్యాదికారి వెంకటరమణ చెప్పారు. గురువారము స్థానికయంసిహెచ్ బ్లాక్‌లో జిల్లా వైద్యాదికారికి వెంకటరమణ అద్యక్షతన జిల్లా మలేరియా అదికారి కామేశ్వరరావు నేతృత్వం లో జిల్లా ల్యాబ్‌టెక్నిషల సమావేషము నిర్వహించారు ఈసందర్బముగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రస్తుము వర్షాకాలము అయినందు వ్యాదులు అదికముగా ప్రబలే అవకావము ఉందని చెప్పారు. అందుకే మన వద్దకు రోగులు ఏదేని వ్యాదితో వస్తే ఖచ్చితముగా ముందుగా రక్త పరీక్షలు చేసిన పిదప వైద్యము అరంభించాలని చెప్పారు. అపుడే రోగానికి సరిఅయిన మందులు వాడటానికి అవకాశము ఉంటుందని చెప్పారు. అందుకు ప్రతి పిహెచ్ సి సెంటరు నందు రక్త పరీక్షలు చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంమలో డాక్టరు కాంతారావు,నాయక్ డాక్టరు వినయ్ ,ఎయంఓ వరప్రసాదురెడ్డి అరోగ్య బోదకులు సరోజ, ల్యాబ్ టెక్నిషనల్‌లో పాల్గొన్నారు.

## గంగుల సమక్షంలో టిడిపిని వీడి వైసీపీలో చేరిన కుటుంబాలు



**ఆళ్లగడ్డ, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో ఏపీ నీటి పారుదలశాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి అధ్వర్యంలో గుంప్రమాన్‌దిన్నె గ్రామం నుంచి 10 కుటుం బాలకు పైగా తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ఆర్‌సీపీలో చేరారు. దూదేకుల దస్తగిరి, దూదేకుల బాష, దూదేకుల డ్రైవర్ కాశీం, దుదేకుల సంటి, దూదేకుల కాశీం, దూదేకుల నాగమ్మలకు చెందిన కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీ కండువాలు కప్పుకున్నారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం : జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, ఆగస్టు 3, ప్రభాతవార్త:** పోలీస్ కర్తవ్య నిర్వహణలో మృతిచెందిన కుటుంబాలకు అండగా ఉంటానని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి భరోసా కల్పించారు. కర్తవ్యంలో నిర్వహణలో పోలీసులు, హోంగార్డులు మృతిచెందుతున్నారని నంద్యాల యూనిట్ హోంగార్డుగా పనిచేస్తు అనారోగ్యంతో డి రామచంద్రయ్య మృతిచెందా రని తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధిత కుటుంబానికి వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.10 వేల చెక్కును ఆయన భార్య రాజమ్మకు అందజేయడం జరిగింది. ముందుగా పిల్లల యొక్క యోగ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. మృత్యువాతపడిన పోలీస్ కుటుంబాలకు ఎల్లప్పు డు అండగా ఉంటామని తెలిపారు. ఏసాయం కావాలన్నా ఫోన్ ద్వారా లేదా స్వయంగా జిల్లా పోలీస్‌కారా ్యలయం లో సంప్రదించవచ్చన్నారు. రిజర్వు ఇన్ స్పెక్టరు దివాకర్, హోంగార్డు ఇంచార్జీ తిరుపాల్ ఉన్నారు.

## ఆటో,టాటాఏస్ ఢీ.. యువకుడు మృతి

### -ఇద్దరికి గాయాలు

### -కేసు నమోదు చేసిన పోలీసులు



**52-బసాపురం(మంత్రాలయం), ఆగస్టు 3,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని 52-బసాపురం గ్రామంవద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం,మైసూరు పట్టణానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు అభిషేక్(20) శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై టాటాఏస్ వాహనంలో తుంగభద్రలో బయలుదేరాడు. టాటాఏస్ వాహనం 52-బసాపురం గ్రామంవద్ద వెళుతుండగా మంత్రాలయం నుండి తుంగభద్ర గ్రామానికి వెళుతున్న ఆటో టాటాఏస్ వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందగా టాటాఏస్ డ్రైవర్ ఎరుకల శ్రీహరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ నరసింహ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. వివరాలు సేకరించి అభిషేక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమెదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అవయవదానాలు ఎందరి జీవితాల్లో వెలుగులు

### -జాతీయ అవయవదాన దినోత్సవ ర్యాలీ



**నంద్యాల, ఆగష్టు 3, ప్రభాతవార్త:** మరణించిన అనంతరం వారు ఇచ్చే అవయవ దానం బ్రతికివున్న వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఈ అవయవదానం పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలనే డాక్టర్లు అంతా కంకణం కట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల జిల్లాలోని జాతీయ అవయవ దాన దినోత్స వ సందర్భంగా స్థానిక సంజీవనగర్ గేట్ నుంచి శ్రీనివాససెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రముఖ మూత్రపిండవ్యాధి నిపుణులు డా.సాయివాణి, డా.దాసరి రమేష్‌ల నిర్వహణ లో జరిగిన ఈర్యాలీని రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డా.రవికృష్ణ, జిల్లా ఐఎంఎ అధ్యక్షులు డా.జప్రుల్లాలు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న వారందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర ్భంగా డా.సాయి వాణి, డా.రమేష్‌లు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదట గుండె మార్పిడి విజయవం తంగా జరిగిన రోజు సందర్భంగా జాతీయ అవయవదాన దినోత ్సవాన్ని నిర్వహించు కోవడం సాంప్రదాయం అన్నారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించి అవయవదానంపై అవగాహన పెంచాలని ఈకార్య క్రమాన్ని చేపట్టామన్నారు. అవయవదానం నమోదు చేయదలుచుకున్నవారు డబ్ల్యుడబు ్ల్యు.ఎన్ఓటిటిఓ ద్వారా నమోదుచేసుకొని ప్రశంసాపత్రం తీసుకోవచ్చున్నారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ బ్రతికున్నసమయంలో రెండు మూత్రపిండాల్లో ఒకమూత్ర పిండం, కాలేయం దానం చేయడానికి అవకాశం ఉంటుందని మరణించిన తరువాత కేవలం కళ్లుమాత్రమే అరుగంటల వరకు ఉపయోగపడతాయని బ్రెన్‌డెడ్ అయిన వారి నుండి గుండె ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం, కళ్లు తదితర అవయవాలు అవసరం ఉన్నవారికి ఇవ్వడం ద్వారా పునఃజన్మ ఇవ్వడానికి సాధ్యపడుతుందన్నారు. ఈ అవయవదాన దినోత్స ర్యాలీలో ఫార్మసీ,నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఐఎంఎ డాక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, అనిల్‌కు మార్,చంద్రశేఖర్, ఫనిల్‌కుమార్, మధుసూదన్‌రావు, జనార్ధన్, రఘునాధ రెడ్డి, ఫణిం ద్రారెడ్డి, రిషితారెడ్డి, నాగమణి, నర్మద, వసుధ, కార్తీకీ, రాజశేఖర్, రవికాంతరెడ్డి, అశోక్, భార్గవర్ధన్‌రెడ్డి,హరిత,లలిత, శిల్పా,బార్గవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కీర్తిరెడ్డి, శాంతిరామ్ వైద్య కళాశాల జనరల్ మేనేజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం



**కర్నూలు రూరల్,ఆగస్టు 3,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైనట్లు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలిపారు. గురువారం కర్నూలు నగరంలోని స్టాంటనపురంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సుదాకర్ మాట్లాడుతూ దాదాపు కోడుమూరు నియోజకవర్గంలో 77సచివాలయాల పరిధిలో నేను ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొని దాదాపుగా 67వేల ధృవీకరణ పత్రాలు ఆదాయ,కుల,ఆధార్,రేషన్ తదితర 11అంశాలపైన ధృవీకరణ పత్రాలు సచివాలయాల ద్వారా ఉచితంగా ప్రజలకు అందచేయడం జరిగిందన్నారు. చంద్రబాబు,లోకేష్‌లను ప్రజలు నమ్మడంలేదని గ్రహించి వారు ఎక్కడ పర్యటన చేస్తే అక్కడున్న వైసిపి నాయకులు,ఎమ్మెల్యేల పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులుగా ఎవరైనా పుట్టడానికి ఇష్టపడతారా అని అలాగే నాయీ బ్రాహ్మణులను తోక కత్తిరిస్తా అని పౌరుష పదజాలం వాడినటువంటి మాజీ ముఖ్యమంత్రిని ప్రజలు ఎవ్వరు నమ్మరని ముఖ్యంగా దళితులు ఆయనను ఎవ్వరు పట్టించుకోవడం లేదన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన వాలంటరీలు,గృహసారథులు,సచివాలయ కన్వీనర్లు, ఎంపిటిసిలు,జడ్‌పిటిసిలు,సర్పంచ్‌లు,సచివాలయ సిబ్బంది,నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు,గార్గేయపురం వైసిపి సీనియర్ నాయకులు ఆర్ ఏసేపు,సురేష్,ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్,దిగువపాడు దస్తగిరి,మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ పసుపుల భాష తదితరులున్నారు.

# ఆదర్శపాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా దుస్తుల పంపిణి

### -పట్టుదలతో శ్రమిస్తే విజయం తమసొంతం

### -మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి



**బనగానపల్లె రూరల్, ఆగష్టు 3, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో శ్రమిస్తే విజయం వారి సొంతం అవుతుందని బనగానపల్లె గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. తన తండ్రి కీర్తి.శే.బిసి గుర్రెడ్డి జ్ఞా ్ఞపకార ్థం ప్రతియేటా నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు తమసొంత నిధులతో ఉచితంగా దుస్తులు పంపిణి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే బనగానపల్లె పట్టణంలోని కొండపేట ఆదర్శఇంగ్లీషు మీడియం పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా దుస్తులు బిసి రాజారెడ్డి పంపిణి చేశారు. ముందుగా మాజీ సర ్పంచ్ బిసి రాజారెడ్డి పాఠశాల చేరుకోగానే కరస్పాండెట్ జిలాని బాష అధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలోని 160 మంది విద్యార్థిని విద్యార్థులకు బిసి రాజారెడ్డి దుస్తులు అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతిఒక్కరు క్రమశిక్షణతో మంచి విద్యాబుద్దులు నేర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు నేర్పించే పాఠాలను శ్రద్దతో విని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నారు. నేటితరం పిల్లలు సెల్‌ఫోన్ వాడడం, ఎక్కువగా టివిలు చూడడం చేస్తున్నారని వాటిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచిఫలితాలు సాదించవచ్చున్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు కూడ తమ పిల్లలను మారం చేయకుండా వారుసక్రమైన మార్గంలో నడిచేలా క్రమశిక్షణతో మెలిగేలా చుసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులకు మంచి విద్యాబుద్ ్దలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని ఆక్రమంలో వారిని దండించడం అవసరమని అంతమాత్రం దానికి తల్లిదం డ్రులు హైరానపడిపోయి ఉపాధ్యాయులపై దాడికి దిగి వారితో గొడవపడడం మంచిపద్దతి కాదన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి తాము పేదరికంలో ఉన్నామని ఎప్పుడు కూడ నిరాశ పడరాదన్నారు. డా.బిఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలన్నారు. తన తండ్రి కీ.శే.గుర్రెడ్డి జ్ఞాపకార్థం పేద విద్యార్థులు ఉచితంగా దుస్తులు పంపిణి కార్యక్రమాన్ని 1994 సంవత ్సరంలో ప్రారంభిచడం జరిగిందని అప్పటి నుంచి 29 సంవత ్సరాలుగా నిరుపేద విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆదర్శపాఠశాల కరస్పాడెంట్ జిలాని బాష,సిఇఓ మహబూబ్ జానీ, హెచ్‌ఎం టి గౌస్ మోహిద్దిన్, విజయక్లాత్ స్టోర్ యజమాని రాము, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మనబడి నాడు నేడు సమస్యలకు టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు

**నంద్యాల విద్య, ఆగష్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మనబడి నాడు నేడు కింద పాఠశాలలకు సరఫరా చేయబడిన సామాగ్రిలు పనిచేయకపోతే వాటికి టోల్‌ఫ్రీ నంబర్ల ద్వారా ఫిర్యాదులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలో తాగునీటి సమస్య, సీలింగ్ ఫ్యాన్లు, సా ్మర్టు టివి, శానిటరీవేర్, గ్రీన్‌చాక్‌బోర్డు, డ్యుయెల్‌డేస్కులు పనిచేయని సందర్భంలో వాటికి ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీనంబరుకు ఫోన్‌చేయాలన్నారు. తాగునీటి సమస్య ఇన్‌స్టాల్ కాకపోయినా ఫిల్టర్ బ్లాక్‌అయినా బ్యాటరీకి ఏమైనా మరమ్మత్తులు ఉంటే లీకేజి సమస్యలు ఉంటే 18004199795, 18004198186, 9052800022, 9052600011, 18004251633 నంబర్లకు గ్రీన్‌చాక్‌బోర్డు ఇన్‌స్టాల్‌కాకపోయినా ఏమైనా మరమ్మత్తులుంటే టోల్ ఫ్రీనం.18004199795 ,9819548811 నంబర్లకు డ్యుయెల్ డేస్కులో సమస్యలు పెయింటింగ్ వచ్చినట్లు వుంటే ఏదైనా స్కృకులు ఊడిపోయినట్లయితే టోల్‌ఫ్రీనం.18004199795కు ఫోన్ చేయాలి. సీలింగ్ ఫ్యాన్లుపనిచేయకపోయినా మరమ్మత్తుల ఉన్నా టోల్‌ఫ్రీనం.18004190505 నంబరుకు స్మార్టు టివి పనిచేయకపోయినా మరమ్మత్తులున్నా 18004190622, 18000120622 నంబర్లకు శానిటరీవేర్ వస ్తువులు రంగుమారి చెందిన ఫ్లషింగ్ సిస్టం పనిచేయకపోయినా ఫోన్‌నం.18002585500కు ఫోన్‌చేసి ఫిర్యాదుచేయాలని అదేశించారు. ఏ పాఠశాలలోనైనా మరమ్మత్తులు ఉంటే ఈనంబర్లకు ఫోన్‌చేసి సమస్యలుపరిష్కరించుకోవాలని సంబంధిత అధికారులకు అదేశించారు.

## 'మండలంలో రూ.17.82కోట్లతో నాడు-నేడు పనులు"

### :- పనులను తనిఖీ చేసిన జిల్లా అధికారి లలితకుమారి



**కొలిమిగుండ్ల, ఆగష్టు 3, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో 38పాఠశాలల్లో రూ.17.82కోట్ల నిధులతో నాడు-నేడు రెండవ విడత పనులు చురుగ్గా సాగుతున్నాయని నాడు-నేడు విభాగం జిల్లా మానిటరింగ్ అధికారిణి లలితకుమారి అన్నారు. గురువారం కొలిమిగుండ్ల మండలంలోని వివిధ పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆమె తనిఖీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు, జూనియర్ కాలేజీ, ఏస్సీ ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో జరుగుతన్న నాడు నేడు పనులపై జిల్లా మానిటరింగ్ అధికారిణి లలితకుమారి సమీక్షించారు. ఆగష్టు చివరి నాటికి రెండవ విడత నాడు నేడు పనులు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. మొత్తం 35పాఠశాలల్లో ఆధునీకరణ పనులు చేపడుతున్నారని, మరికొన్ని పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నాడు నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా వున్నాయని మానిటరింగ్ అధికారిణి లలితకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రాజయ్య, అబ్దుల్‌కలాం, ప్రధానోపాధ్యాయులు బాలసుబ్బారెడ్డి, సుంకన్న, అయా గ్రామాలకు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆస్పరి ఎంపిపి



**ఆస్పరి,ఆగస్టు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో ఉన్న బిసి సంక్షేమ బాలుర హాస్టల్‌ను,ఆస్పరి ఎస్‌సి బాలికల హాస్టల్‌ను ఆస్పరి ఎంపిపి సుంకర ఉమాదేవి, ఎంపిడిఓ రాణెమ్మలు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రమైన ఆస్పరిలో ఎస్‌సి బాలికల హాస్టల్ నందు మౌలిక వసతుల సదుపాయాల గురించి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్‌కు ఎంపిపి సూచించారు. కాంపౌండ్‌వాల్ కూలిపోయిందని విద్యార్థినీలు ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. ఆమె పరిశీలించి సానుకూలంగా స్పందించి మరమత్తులు చేపడతామని తెలిపారు. చిన్నహోతూరులో జిల్లా పరిషత్ పాఠశాలలో మద్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వడ్డించాలన్నారు. ప్రభుత్వం అందించే మెనూ పాటించి మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ఆహారాన్ని నాణ్యతతో తయారు చేసి వడ్డించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భర్త సుంకర రామాంజనేయులు, మండల జెసిఎస్ కన్వీనర్ బసవరాజు,సర్పంచ్ హరికృష్ణ, ఈఓఆర్‌డి వీరనరసింహారెడ్డి,గ్రామస్తులు చంద్ర,కుమార్ తదితరులున్నారు.

## రీసర్వే పనులు పగడ్బందీగా నిర్వహించాలి

### - ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి ఆదేశం



**మంత్రాలయం,ఆగస్టు 3,ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న రీసర్వే పనులు పగడ్బందీగా నిర్వహించాలని ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతుల భూములను రీసర్వే చేసి పొలాల సరిహద్దులను అధికారులు గుర్తించడం జరు గుతుంద న్నారు. అనంతరం ఎంఎల్‌ఏ గ్రామానికి సంబంధించిన పొలాల మ్యాప్‌ను పరిశీలించారు. గ్రామ సర్వేయర్లు హరికృష్ణ, శేఖర్‌నాయక్, తిమ్మేష్‌లు ఎంఎల్‌ఏకు క్షుణ ్ణంగా వివరించారు. రైతుల పొలాల రీసర్వేలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఘర ్షణలకు తావులేకుండా సామరస్యంగా సరిహద్దులను రైతులకు చూపించాలని ఎంఎల్‌ఏ కోరారు. వీరివెంట వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, గ్రామ సర్పంచ్ రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

## సంక్షేమానికి అండగా నిలవండి

### - పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి,ఆగస్టు 3,ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కోరారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక వైసిపి సీనియర్ నాయకుడు శ్రీనివాసులురెడ్డి,విజయమ్మ, యువ నాయకులు మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి, ఎంపిటిసి రాజు, మాజీ సర్పంచ్ దేవరాజు,పురుషోత్తంలు బాణాసంచా పేల్చి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అంగన్‌వాడి సెంటర్ నందు బాలింతలు, గర్భిణిస్త్రీలకు వైఎస్సార్ పోషణ కిట్లను పంపిణీ చేశారు. అలాగే ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ ఆయా కుటుంబాలకు పథకాల ద్వారా పొందిన లబ్దిని బుక్‌లెట్‌లతో వివరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో మన రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని పనికట్టుకుని విమర్శించిన నోరులే..తమను గెలిపిస్తే అంతకుమించిన పథకాలు అమలు చేస్తామని ఓట్ల కోసం హామీలు గుప్పిస్తున్నారని అవి అపహాస్యమని అన్నారు. దీంతో ప్రజలు ఎవరు టిడిపి చెబుతున్న మాయమాటలను ఎవరు నమ్మక ప్రజల కోసం నిరంతరం పరితపించే జగనన్నకు మరోసారి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిట్టా నాగేష్ యాదవ్,ఎర్రగుడి రామచంద్రరెడ్డి,జగన్నాథ్‌రెడ్డి,రామ్‌కొండ సుధాకర్ రెడ్డి,నాగభూషణం రెడ్డి,అట్ల గోపాల్‌రెడ్డి,కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి, మారెళ్ల సుధాకర్‌రెడ్డి,లింగన్న,వక్ఫ్‌బోర్డు చైర్మన్ హుస్సేన్,శభాష్‌పురం రాఘవరెడ్డి, లలితా రామచంద్ర,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు

**ఆదోని,ఆగస్టు 3,ప్రభాతవార్త :** పట్టణంలోని బారా కమాన్ కాలనీ(కోట వీరభద్ర గుడి సమీపంలో) నివసించే ఓవైస్ అనే 15ఏళ్ల బాలుడు గురువారం మద్యాహ్నం నుండి తప్పిపోయి కనిపించడం లేదు. ఈ అబ్బాయి పట్టణంలోని స్థానిక నేషనల్ హైస్కూల్‌లో చదువుతున్నాడు. ఎవరికైనా కనిపిస్తే 7981231198,9059597252కు సమాచారం తెలపాలని తండ్రి ఆర్ అబ్బాల్ వహిద్ కోరారు.

## బలహీనవర్గాలకు న్యాయం చేసిన ఘనత జగనన్నకే దక్కుతుంది

### -పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, ఆగస్టు3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)కే దక్కుతుందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ తెదేపా కర్నూలు జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు బీసీల ద్రోహి జగన్,వాల్మీకులకు అన్యాయం చేశాడని ఆరోపణలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెదేపా నాయకులకు ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు బీసీలు గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు. కొన్ని దశాబ్దాలుగా తెదేపా జిల్లా అధ్యక్షుడిగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు పనిచేశాడని,ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతున్నాయని బీసీ,వాల్మీకి వర్గానికి చెందిన నాయకుడు బిటి.నాయుడును జిల్లా తెదేపా అధ్యక్షుడిగా చేశారన్నారు. గత ఎన్నికల వరకు బీసీ నాయకుడు కెఇ క్రిష్ణమూర్తికి డిప్యూటీ సిఎం పదవి ఇచ్చిన పత్తికొండ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారని ఆమె ప్రశ్నించారు. వాల్మీకులకు గత ప్రభుత్వంలో దక్కని పదవులను వైకాపా ప్రభుత్వం వచ్చాక జగనన్న కల్పించారన్నారు. వాల్మీకి వర్గ ్గలకు చెందిన వారికి ఒక మంత్రి పదవి,ఒక ఎంపి పదవి,కర్నూలు మేయర్ పదవి,పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ,జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌గా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ కాదు,బ్యాక్ బోన్ అని చెప్పడమే కాకుండా చేతల్లో చూపించిన ఘనత సిఎం జగనన్నదే అన్నారు.

## గ్రామ వాలెంటరీ ఖాళీలకు దరఖాస్తులు చేసుకోండి

**వెలుగోడు,ఆగస్టు 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న వాలెంటర్లీకు దరఖాస్తులు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి అమానుల్లా ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వెలుగోడు1 గ్రామం క్లస్టర్ సి8లో 1(ఓసి జనరల్), వేల్పనూరు2 సి5లో 1(బిసి.బి) ఖాళీగా ఉన్నాయని, 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు, 31.7.2023 తేదీ నాటికి 18 ఏళ్ళు పైన 35 ఏళ్ళ లోపు వారు, స్తానికులై ఉండాలని పైన తెలిపిన కేటగిరి వరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఏడవ తేదీన దరఖాస్తుల పరిశీలన, 8న ఇంటర్వ్యూలు, 9న ఎన్నికైన వారికి సమాచార లేఖలు, 10శిక్షణ, 11 వాలెంటీర్లు విధుల యందుకుచేరికఉంటుందని పేర్కొన్నారు.